# శిశు జననము

(ఇప్పుడు మేము తెలిపే విషయములు పూర్వము మన పెద్దవాళ్ళు ఆచరించినవి. ఆకాలములో వారికి సరియైన వైద్యము అందుబాటులో లేకపోవడముచేత వారి పూర్వీకుల నుండి వచ్చిన పద్ధతులను అనుసరించే వారు. ఇప్పుడు మిమ్మలను పాటించమని చెప్పడములేదు. ఎందుకంటె ఇప్పుడు అందరికి అందుబాటులో వైద్యము ఉంది కాబట్టి. ఒకవేళ ఏదైనా అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు ఇలాటి విషయాలు ఉపయోగ పడుతుండవచ్చు. అంతేకాకుండా మన ముందు తరాల వారు, వారు ఆచరించే పద్ధతులు ఎలా ఉండేవో తెలుసుకోవాలని అనుకునేవారికి ఇది ఉపయోగపడుతుంది. ఈ విషయాలన్నీ కొన్ని అతి పురాతన గ్రంధములనుండి మరియు ఆకాలమునాటి కొంతమంది వయో వృద్ధులను అడిగి తెలుసుకొని మీకందిస్తు న్నాము)

మాతృగర్భాశయమున గర్భధారణమైనది మొదలు పిండము బయటపడువరకును మానవ పిండము అనేక మార్పులు జరిగి తుదకు పండిన పండు తొడిమనుండి ఏవిధముగా దానంతట అదే విడివడునో అదే విధముగా తొమ్మిది మాసములు నిండగానే మాతృ గర్భమునుండి శిశువు భూమిపై పడును. శిశును ఆరోగ్యముగా ఉన్నట్లయితే పుట్టుటతోనే ఏడ్చుట ప్రారంభించును. దానివల ఊపిరి తిత్తులు విస్తరించును. కొన్ని సమయములందు బిడ్డ పుట్టినప్పుడు ఏడువకుండా వుందురు. అట్టి సమయమునందు మావి తాడును సవరించుచుండిన అందలి వాయువు నాభి సూత్రముగుండా గర్భమునందు చేరి బొందికి ప్రాణము చేరి బిడ్డకదులును. బిడ్డను కదిలించి వెచ్చని చేతులతో రాయుటవలన చంటిబిడ్డ తుంటిమీద నెమ్మదిగా చమరుట వలన బొందియందు వాయువు ప్రవేశించి శిశువునకు ప్రాణము చేరును. బొడ్డు కోయకమునుపే పై క్రియలన్నింటిని చేయవలెను.

తల్లి బిడ్డను కనుటతోనే కండ్లు చీకట్లు కమ్మినట్లు తన శరీరము తనకే తెలియనట్లు ఉండును. బిడ్డ బాగా ఏడ్చుచూ ఆహారము కొరకు ఎడురుచూచుచుండును. హిందూ ఆచారముల ప్రకారము మొదట రసకర్పూరము చూర్ణము కొద్దిగాతీసుకొని వంతాముదముతో రంగరించి బిడ్డకు పోయుదురు. ఇంతలో తల్లికి బాగుగా స్పృహకలిగి బిడ్డను పక్కలో చేర్చుకొని స్తన్యము ఇచ్చుట అలవాటు చేయవలెను. శిశువులకు తల్లి పాలే ముఖ్య ఆధారము. కొందరికి స్తన్యము ఇచ్చిన గాని పాలు పడవు.

sakalapoojalu